పేదింటికి వరం కల్యాణలక్ష్మి : ఎమ్మెల్యే

బయ్యారం, ఆగస్టు 28 : కల్యాణలక్ష్మి పథకం పేదింటికి వరమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 61మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింట్లో ఆడబిడ్డల పెండ్లిళ్లు చేయడానికి తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడతారని, వారికి అండగా ఉండేందుకే ప్రభుత్వం కల్యాణలక్ష్మితో ఆర్థికసాయం అందజేస్తున్నదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే తులం బంగారం కూడా ఇస్తామని తెలిపారు. అనంతరం కోటగడ్డ సమీపంలోని పెద్దచెరువు నీటిని తూముల ద్వారా రైతుల పంట పొలాలకు నీళ్లు వదిలారు. గార్ల, బయ్యారం రైతులకు సాగు నీరందించే పెద్దచెరువు అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో 30మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. తహసీల్దార్ విజయ, ఇన్‌చార్జి ఎంపీడీవో దైవాదీనం, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఏఈ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కిషన్‌నాయక్, నాయకులు ముసలయ్య, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని లూయీబ్రెయిలీ కాలనీలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీరయ్య మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆత్మ బంధువు మంద కృష్ణ మాదిగ దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా దివ్యాంగుల ఆత్మ గౌరవ ఉద్యమ జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రజియా, వినోద్‌రెడ్డి, ఇరుగు రవి, నారాయణ, ఉపేందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రూ.6 వేల పింఛన్ ఇవ్వాలి

కేసముద్రం : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు నెలకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కన్వీనర్ పోలెపాక శంకర్ అన్నారు. వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలం కేంద్రంలో ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దివ్యాంగులు ఐక్యంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి వెంకన్న, సామల వీరభద్రం, మీరా, మైబు, రూప్‌సింగ్, సోమారపు స్వరూప, ప్రతిభ, కొనగొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

కురవి(సీరోలు), ఆగస్టు 28 : సీరోలు మండలం కొత్తూరు(సీ) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ఎం, సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్‌నాయక్ బుధవారం నోట్‌బుక్స్, పెన్సిళ్లు, కలర్‌బాక్సులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్‌నాయక్, ఇన్‌చార్జి హైస్కూల్ హెచ్ఎం వీరన్న, ఉపాధ్యాయులు రమేశ్, బాలాజీ, అమితాబ్ పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో ఎన్‌హెచ్‌కు మరమ్మతు

కురవి(సీరోలు), ఆగస్టు 28 : సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామం వద్ద 365 ఏ జాతీయ రహదారి గుంతలమయంగా వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో స్పందించిన ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సముద్రాల బాలయ్య తన సొంత ఖర్చుతో సిమెంట్ కాంక్రీట్ మిక్సింగ్‌తో బుధవారం గుంతలను పూడ్చివేయించారు. ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చివేయించిన బాలయ్యను వాహనదారులు, స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో మర్రి సతీశ్, మనిమికంటి సురేశ్, వెంకన్న, కొప్పెర వెంకన్న పాల్గొన్నారు.

గుంతను పూడ్చుతున్న బాలయ్య

VAAGDEVI ENGINEERING COLLEGE
Autonomous, Accredited by NAAC with "A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.
EAPCET Code: VGWL
EAPCET- 2024 SPOT ADMISSIONS
A few seats are available in ECE branch. Interested eligible candidates who have not taken admission in any other institution can apply in person on or before 02-09-2024 by 02:00pm. Students are advised to attend Spot Admissions with all Original Certificates and tuition fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 28-08-2024 Sd/-Principal
Contact No. 8886536969 | www.vecw.edu.in

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA
SPOT ADMISSIONS : TGEAPCET- 2024-25
Few seats are available in I-B.Tech CSE, CSE(AI&ML), CSE(DS), CSE(Cyber Security) and ECE branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on 31.08.2024 at 10:00a.m. Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee.
Admissions will be made as per the guidelines issued by the Convenor, TGEAPCET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.
Date:29.08.2024 Sd/- Secretary & Correspondent

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
WARANGAL-506015
(An Autonomous Institute under Kakatiya University, Warangal)
Estd 1980 KITSW
NIRF 2024 Rank Band: 201-300; NAAC-'A' Graded Institute; ISO 9001:2015
Ph No. 7382564888, 9392055211 website: www.kitsw.ac.in
SPOT ADMISSIONS – FIRST YEAR B.TECH.
Date: 30.08.2024 (Friday); Time: 11.00 a.m.
Few seats are available in ECI, EEE, ME & CE
For more details, please visit college website: www.kitsw.ac.in
Candidates may attend for spot admission with all original certificates (TGEAPCET-2024 Hall Ticket/Rank Card, SSC Memo, Intermediate Marks Memo, Study Certificates, Caste Certificate, Transfer Certificate etc.) along with the Tuition fee/Other fee of Rs. 1,35,500/- at 11.00 a.m. on 30.08.2024 at the office of the Institute. A processing fee of Rs. 1300/- or Rs. 2100/- will be collected from TGEAPCET-2024 Qualified or Not Qualified candidates respectively.
Spot admissions will be made as per the guidelines prescribed by the Convener, TGEAPCET-2024 (Admissions).
CONTACT FOR SPOT ADMISSIONS: 9866111404
Date: 28.08.2024 Sd/- CHAIRMAN

నెల్లికుదురు ఎస్‌బీఐ వద్ద రుణాల రెన్యువల్ కోసం కోసం బారులు దీరిన రైతులు

నర్సింహులపేట : ఎస్‌బీఐలోకి తోసుకుంటూ వెళ్తున్న రైతులు

తప్పని తిప్పలు

రుణాల రెన్యువల్ కోసం బ్యాంకుల వద్ద రైతుల బారులు

నర్సింహులపేట/నెల్లికుదురు, ఆగస్టు 28 : రుణాల రెన్యువల్ కోసమూ రైతులకు తిప్పలు తప్పడం లేదు. పనులన్నీ వదులుకొని పొద్దంతా లైన్‌లో ఉండాల్సి వస్తున్నదని ఆవేదన చెందుతున్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్దకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం, బుధవారం కూపన్లు తీసుకున్న రైతులతోపాటు రేపటి కోసం కూపన్లు తీసుకునేందుకు వచ్చిన రైతులతో ఆవరణ కిక్కిరిసిపోయింది. ఒకరి కొకరు తోసుకుంటూ బ్యాంకులోని వెళ్లారు. అలాగే నెల్లికుదురు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఒకే ఒక బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకు ఉన్నది. రుణాల రెన్యువల్ కోసం బుధవారం రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బారులు తీరారు.

ఎస్సారెస్పీ జలాలతో చెరువులు నింపాలి

ఇనుగుర్తి, ఆగస్టు 28 : ఎమ్మెల్యే మురళీనాయక్ చొరవ తీసుకొని ఎస్సారెస్పీ జలాలతో నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి అన్నదాతలను ఆదుకోవాలని తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్‌యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు అంతంత మాత్రమే నిండాయని, చెరువుల కింద ఆయకట్టు రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి స్పందించి ఎస్సారెస్పీ ద్వారా చెరువులు, కుంటలను నింపాలని కోరారు.

ప్రభుత్వ దవాఖానలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న కమిషనర్

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

తొర్రూరు, ఆగస్టు 28 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. విషజ్వరాలతోపాటు డెంగీ సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయ అని మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వైరల్ ఫీవర్‌ను డెంగీ భావించి ప్రైవేట్ దవాఖానలకు వెళ్లి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డెంగీ ఎన్ఎస్‌వో పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే చెబుతున్నదని, ప్రభుత్వ వైద్యశాలలో జనరల్ మందులతో పాటు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. అనంతరం ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి తొర్రూరులో డంపింగ్‌యార్ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

అమరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రవి

తొర్రూరు, ఆగస్టు 28: విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ముందు బషీర్‌బాగ్ అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ.. నాడు భారీగా పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని జరిగిన పోరాటంలో అమరులైన బషీర్ బాగ్ వీరుల త్యాగాల స్ఫూర్తితో నేటి పాలకులు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సంస్కరణలను తారక మంత్రంలా జపించిన నాటి ముఖ్య మంత్రి బాట లో నేటి తెలంగాణ సీఎం నడుస్తున్నాడని ఆరోపించారు. ఎన్నికల ముందు 420కి పైగా హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన 90రోజుల్లో కచ్చితంగా అమలు చేస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు బొల్లం అశోక్, ఓమ భిక్షపతి, లింగయ్య, బాలు, బందు మహేందర్, కిరణ్, ఆలకుంట్ల సాయిలు, కొత్త వెంకటరెడ్డి, దొమ్మాటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్, యాకూబ్, ఉడుగుల వేణు, వెంకన్న, మల్ల య్య, సాంబయ్య, ఎల్లయ్య, పాల్గొన్నారు. డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నాయకులు బషీర్ బాగ్ అమరవీరుల చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, బాలు, వెంకన్న, బలరాం, ఆర్వపల్లి వెంకన్న, మల్లయ్య, చంద్రయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీవోఏలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఐకేపీ వీవోఏలకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని ఐకేపీ వీవోఏల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, మౌనిక అన్నారు. ఐకేపీ వీవోల ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వీవోఏలను చిన్న చూపు చూస్తుందని, అతి తక్కువ గౌరవ వేతనం వల్ల కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులుపడుతున్నట్లు తెలిపారు. వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వసంత, హనుమంతు, నెహ్రూ, సతీశ్, మురళి, వీరన్న పాల్గొన్నారు.

బూర్గుపాడులో డెంగ్యూ పాజిటివ్ కేసు

డోర్నకల్, ఆగస్టు 28: బూర్గుపాడు గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న ఓ విద్యార్థి రక్త నమూనాను మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సేకరించారు. మహబూబాబాద్ ఏరియా వైద్యశాలలోని హబ్‌లో పరీక్షించగా, డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు వైద్యులు తెలిపారు.

పాత దుబ్బ తండాలో జ్వర సర్వే

డోర్నకల్, ఆగస్టు 28 : మండలంలోని పాత దుబ్బతండాలో వైద్య సిబ్బంది బుధవారం ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి మందులు అందజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, ఏఎన్ఎం రజిత పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

బయ్యారం, ఆగస్టు 28 : ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బయ్యారం మండలంలో బుధవారం జరిగింది. మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన జంగిలి గణేశ్ (30) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొన్నాడు. గణేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నాడు. తండ్రి వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా క్యాదర్శి పాయం చిన్న చంద్రన్న డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బషీర్‌బాగ్‌లో విద్యుత్ చార్జీలపై పోరాడి అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తూ, పేద, మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, వెంకటేశ్వర్లు, సత్యం, పైండ్ల యాకయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

ఇస్రో శాస్త్రవేత్త వంశీకృష్ణ, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్

తొర్రూరు, ఆగస్టు 28 : సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జేవీవీ ప్రధాన లక్ష్యమని ఇస్రో శాస్త్రవేత్త కొండం వంశీకృష్ణ, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద అన్నారు. డివిజన్ కేంద్రంలోని స్థానిక వికాస్ ఉన్నత పాఠశాలలో రాయిపల్లి యాకయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన తొర్రూరు మండల మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్ అనే ఉన్నతమైన ఆశయాలతో జనవిజ్ఞాన వేదిక పని చేస్తుందన్నారు.మూఢవిశ్వాసాలను పారదోలి ప్రజల్లో చైతన్యం కల్పించడమే దీని ముఖ్యఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా మండల కమిటీని చిర్ర యాకాంతంగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలం అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి కుమార్, కోశాధికారిగా ఎద్దు వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా ఆర్ యాకయ్య, కొండం వసుంధర్, ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ల రమేశ్, కొండం జనార్దన్, అనుమాండ్ల జ్యోతి, యాకాంబరం, సంయుక్త కార్యదర్శిగా చిరగాని రమేశ్, గొడిశాల నగేశ్, చీకటి అశోక్, చెకుముకి కన్వీనర్‌గా పులి ముత్తిలింగం, సమతా కన్వీనర్‌గా రేణుక, సోషల్ మీడియా కన్వీనర్‌గా గుర్రం వెంకన్న ఎన్నికయ్యారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. బుధవారం జిల్లా ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్జికల్ జనరల్ వార్డులు, ఇతర వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యుల గురించి అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన జ్వరాలున్న వారి కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలన్నారు. వైద్యశాలకు వచ్చే రోగులకు తప్పని సరిగా రక్త పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంటెంట్ శ్రీనివాస్‌రావు, ఆర్ఎంవో జగదీశ్వర్, వైద్యులు పాల్గొన్నారు.

రోగుల వార్డ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ సెర్ప్ ఉద్యోగులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిర మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జయశ్రీ, నళినీనారాయణ, శ్రీనివాస్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

కంట్రోల్‌రూమ్‌లో తనిఖీ

సీజనల్ వ్యాధులపై ఫిర్యాదు కోసం జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు.

బీ టెక్‌లో స్పాట్ ప్రవేశాలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : పట్టణంలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో బీ టెక్ మొదటి సంవత్సరంలో స్పాట్ ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బలరాంనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎస్ఈ, సీఎస్ డేటా సైన్స్, ఈసీఈ, ఈఈఈ,మెకానిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం 30వ తేదీ నుంచి వచ్చే నెల 2 వరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలన్నారు. సమాచారం కోసం 9000049334 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్దూరి మల్లేశం, రాష్ట్ర బాధ్యుడు షేక్ ఖాదర్‌బాబా అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరన్న, భిక్షపతి, రవి, సహదేవ్, జానకీరామ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణపై అవగాహన

కురవి(సీరోలు), ఆగస్టు 28 : సీరోలు మండల కేంద్రంలో ఏకలవ్య మోడల్ స్కూల్ ఆవరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఏడో తరగతి విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రం మల్యాలకు చెందిన కో ఆర్డినేటర్ మాలతి, క్రాంతి కుమార్ సైంటిస్ట్‌లు మట్టి నమూనాను సేకరణ ఎలా చేయాలో వివరించారు.

దర్గాను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురంలో ఉన్న పవిత్ర దర్గాను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దర్గా ముజావర్ షేక్ గోరెమియా పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తన సొంత ఖర్చుతోనే దర్గాను నిర్మించినట్లు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన కొంతమంది కావాలనే దర్గాను ధ్వంసం చేసి, అందులో ఉన్న సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

మేకల పై కుక్కల దాడి

గూడూరు, ఆగస్టు 28: మేకలపై కుక్కలు దాడి చేసిన ఘటన మండలంలోని సీతానగరం జీపీ పరిధి ఆదివారంపేట గ్రామంలో బుధవారం జరిగింది. బాధితుడు జాటోత్ సేవ్య తన ఇంట్లో మేకలను తోలి ఇంటిపనులు చేసుకుంటున్న క్రమంలో కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో రెండు మేకపిల్లలు చనిపోగా తల్లి మేకకు తీవ్రగాయాలయ్యాయి.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

21.800కిలోలు స్వాధీనం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : గంజాయి తరలిస్తున్న ఇద్దరిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. బుధవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ వద్ద ఎస్సై విజయ్, సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నారు. అక్కడే ఓ పురుషుడు, మహిళ చిన్న పిల్లలతో కలిసి అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా రెండు బ్యాగుల్లో గంజాయి దొరికింది. మహారాష్ట్రకు చెందిన పప్పుకుమార్ సింగ్, హీనా హుస్సేన్ అన్సారీగా గుర్తించి వారి వద్ద నుంచి 21.800కిలోల రూ.5,45,000 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై విజయ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఘనంగా దర్గా ఉర్సు ఉత్సవాలు

పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, ఆగస్టు 28 : మండలంలోని కేసముద్రం విలేజ్ గ్రామంలో అమిరొద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ నెల 27న రాత్రి సంధల్ (గంధం)డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా దర్గాకు చేరుకున్న తర్వాత కవ్వాలి, బుధవారం ఫాతియా నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొన్నారు.

నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28 : జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలకు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని, ముందస్తుగా గణేశ్ ప్రతిమ ఎత్తు, ప్రదేశం, నిమజ్జన తేదీలను తెలియజేయాలని పేర్కొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

తొర్రూరు, ఆగస్టు 28 : రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చికెన్‌గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులతో ప్రజలు ఇబ్బందిపడుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ